# హెచ్చరిక సలహా

## అనధికారిక ప్రైవేట్ సంస్థలు అందించే చట్టవిరుద్ధమైన & కల్పిత రుణ పరిష్కారాలు/కౌన్సెలింగ్ సేవల విషయంలో జాగ్రత్తగా ఉండండి

ప్రియమైన వినియోగదారులారా,

కొన్ని గుర్తింపు లేని అనధికారిక ప్రైవేట్ సంస్థలు ('సంస్థలు') (i) సోషల్ మీడియా ప్రకటనలు ముఖ్యంగా ఫేస్‌బుక్, ట్విట్టర్, (ii) వాటి వెబ్‌సైట్లలో ప్రచురించి అవి సెర్చ్ ఇంజిన్ల ద్వారా (ఉదా: గూగుల్ మొదలైనవి) అందుబాటులోకి వచ్చేలా చూడటం (iii) వాటి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో ప్రముఖ ఆర్థిక సంస్థల బ్రాండ్ లోగోలు, ట్రేడ్‌మార్కులను దుర్వినియోగం చేయడం/అనధికారికంగా ప్రచురిచడం; (iv) వెబ్‌సైట్‌లో ఫేక్ ఫీడ్‌బ్యాక్‌ప్రచురించి అమాయక కస్టమర్లను చట్టవిరుద్ధమైన రుణ సలహా సేవలు పొందేలా ప్రలోభపెట్టడం, ముందస్తు /బయానా రుసుములు చెల్లిస్తే బదులుగా ఆర్థిక సంస్థలతో ఉన్న రుణమొత్తాలను సెటిల్ చేస్తామని తప్పుడు హామీలు ఇవ్వడం వంటి చర్యల ద్వారా అమాయకులైన వినియోగదారులను లక్ష్యం చేసుకుంటున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది.

డిఫాల్ట్ అయిన కస్టమర్లు లేదా రుణ చెల్లింపులు జరపకుండా ఎగ్గొట్టాలని చూసే కస్టమర్లను లక్ష్యంగా చేసుకొని కార్యకలాపాలు సాగించే అనధికారిక, గుర్తింపు లేని సంస్థలతో వ్యవహారాలు సాగించవద్దని మా కస్టమర్లతో పాటు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ సంస్థలు కల్పిత రుణ పరిష్కార సేవలు/పరిష్కారాలు అందిస్తామని ప్రలోభపరచి ఈ ప్రక్రియలో కస్టమర్లను (బాధితులు) ఆర్థికంగా ముంచేస్తాయి.

ఆ సంస్థల కార్యకలాపాలు ఈ విధంగా ఉంటాయి:

1. బాధితులకు సాయం చేస్తున్నామనే సాకుతో ఈ సంస్థలు వారు లోన్ మొత్తాలు సెటిల్ చేయడంలో కస్టమర్లు, బ్యాంక్ లేదా ఎన్‌బీఎఫ్‌సీ("రుణదాత") మధ్య తమను తాము మధ్యవర్తులుగా ప్రకటించుకుంటాయి. ఈ సంస్థలు ఇలాంటి తప్పుడు హామీలు ఇస్తాయి:

(i) చట్టపరంగా మాకున్న ప్రత్యేక అధికారాల ద్వారా అత్యంత తక్కువ మొత్తంలో లోన్ సెటిల్ చేస్తాం;

(ii) న్యాయ సాయం అందించడం ద్వారా కస్టమర్లు తనఖా పెట్టిన ఆస్తులు రక్షిస్తాం

(iii) బ్లాక్‌లిస్ట్ చేసిన కంపెనీల భారీ బకాయిలను గణనీయమైన తక్కువ మొత్తాలలో సెటిల్ చేస్తాం.

2. బాధితుల పక్షాన వ్యవహరించేందుకు తమతో ఒప్పందం/డాక్యుమెంటేషన్ కుదుర్చుకొని, అధికారిక లేఖ అందించాలని అవి కోరతాయి.

3. అమాయక వినియోగదారులను అవి మోసం చేస్తాయి:

(a) కనీసం 2 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఈఎంఐ చెల్లింపులు జరుపవద్దని ప్రేరేపించడం, దానికి బదులుగా తప్పుడు సెటిల్‌మెంట్ పరిష్కారం కోసం ఆ మొత్తాన్ని ఆ సంస్థకు చెందిన ప్రత్యేక సెటిల్‌మెంట్ బ్యాంక్ అకౌంట్‌లో వేయమని కోరతాయి;

(b) తను అనుభవం ద్వారా కస్టమర్లకు చెందిన రుణాలను నమ్మశక్యంకాని మొత్తంతో సెటిల్ చేస్తామని ఈ సంస్థలు వాగ్దానాలు చేస్తాయి;

(c) కస్టమర్లు ఈఎంఐలు చెల్లించకుండా ఎగ్గొట్టినా లేదా ఈఎంఐ మొత్తాన్ని తక్కువ కట్టినా దాని ప్రబావం సిబిల్ రికార్డులపై ఉండదని హామీ ఇస్తాయి;

(d) ఈ వ్యూహంలో భాగంగా ఆ సంస్థలు రుణదాతే చట్టం/నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంటూ తప్పుడు ఆరోపణలతో నోటీసులు జారీ చేస్తాయి;

(e) అంతే కాదు రుణదాత నుంచి బాధితులకు వచ్చే ఫోన్లను డైవర్ట్ చేయమని లేదా కాల్ చేసిన రుణదాత సంస్థతో దురుసుగా ప్రవర్తించాలని అలా చేస్తే ఆ సంస్థలు వాటిని సహించవని సూచిస్తాయి.

అలాంటి సంస్థలతో కస్టమర్లకు ఎలాంటి సంబంధం ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా ఇచ్చిన చెక్కులకు సరిపడా మొత్తాన్ని కస్టమర్ తన బ్యాంకు ఖాతాలో ఉంచకుంటే వాటికి చెల్లింపు జరగదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కస్టమర్లను కోరుతున్నాం. ఆ కారణంగా:

(a) బ్యాంక్ పెనాల్టీ/ఫీజులు విధించి ఆ మొత్తాన్ని కస్టమర్ బ్యాంకు ఖాతా నుంచి డెబిట్ చేస్తుంది. ఆ ఛార్జీలను బ్యాంకు అదే నెలలో రికవరీ చేయవచ్చు లేదా కొన్ని నెలల తర్వాత సంచిత మొత్తాన్ని తీసుకోవచ్చు లేదా ఏదైనా ఒక నిర్దిష్ట నెలలో చేయవచ్చు.

(b) ఈఎంఐ చెల్లించని పక్షంలో పెనాల్టీ ఛార్జీలను రుణదాత విధిస్తారు, దాన్ని కస్టమర్ చెల్లించాలి.

ఈ కారణంగా ఈఎంఐ మొత్తంతో పాటు అదనపు మొత్తాలు చెల్లించాల్సిన భారం కస్టమర్‌పై పడుతుంది. అంతే కాకుండా చెల్లింపులు జరపకపోవడం వల్ల సిబిల్‌లో కస్టమర్ క్రెడిట్ రికార్డుపై ప్రభావం పడుతుంది.

అంగీకరించిన రుణ ఒప్పందంలోని నియమ నిబంధనలకు విరుద్ధంగా కస్టమర్ రుణ సెటిల్‌మెంట్/కౌన్సిలింగ్ సంస్థలకు కస్టమర్లు రుణాన్ని అప్పగించలేరు కాబట్టి అటువంటి వాటిని రుణదాత గుర్తించరు.

కస్టమర్ తిరిగి చెల్లించాల్సిన రుణ భారం పెరిగిపోవడంతో పాటు క్రెడిట్ రేటింగ్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాని, ఈ సంస్థలు ఎలాంటి సేవలు అందించవు. ఎందుకంటే అవి అందించే సేవలకు చట్టప్రకారం గుర్తింపు లేదు, అలాంటి కార్యకలాపాలు నిర్వర్తించేందుకు వాటికి రుణదాతల నుంచి ఎటువంటి అనుమతి లేదు. అమాయకులను మోసం చేసి వారి కష్టార్జితాన్ని దోచుకోవడం మినహా ఈ సంస్థలు ఎటువంటి సేవలు అందించవు.

తమ వెబ్‌సైట్లు, వివిధ రకాల ఎలక్ట్రానిక్/సోషల్ మీడియా వేదికలపై  మోసపూరిత/తప్పుదోవ ప్రకటనలు చేసే  చట్టవ్యతిరేక, మోసపూరిత సంస్థల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మా కస్టమర్లను మేము హెచ్చరిస్తున్నాం. అటువంటి అనధికారిక/చట్ట వ్యతిరేక సెటిల్‌మెంట్ల విషయంలో ముప్పు ఇమిడి ఉండటంతదో పాటు క్రెడిట్ రికార్డు దెబ్బతింటుందని, అలాంటి తప్పుడు హామీలు/క్లెయిములకు బలికావద్దని మేము సవినయంగా మనవి చేస్తున్నాం.

**అప్రమత్తంగా ఉండండి, సురక్షితంగా ఉండండి**

ప్రజలకు అవగాహన కల్పిచేందుకు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ జారీ చేస్తున్న సూచన